

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు 8

# కొత్త ఏడాదిలో నూతనుత్తేజంతో పనిచేద్దాం..

- సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుకండి
- ఉద్యోగుల సమస్యలపై పూర్తి స్పష్టత ఉంది
- ఏపీ ఎన్‌జీజీవో నేతలతో, ఏపీజేఏసీ నేతలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



**విజయవాడ బ్యూరో, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంతో నూతనుత్తేజంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా పనిచేద్దామని.. సమిష్టి భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ ఎన్‌జీజీవో, ఏపీ జేఏసీ నేతలతో అన్నారు. సోమవారం ఏపీ ఎన్‌జీజీవో, ఏపీ జేఏసీ నేతలు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సంఘ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో సంఘ క్యాలెండర్‌ను, డైరీ..2026ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జేఏసీ నేతలు అందరి ముందు ఎన్జీవో సంఘ నాయకుల ముందు డైరీను, క్యాలెండర్ను మిగతా 2లో

కోడూరు ఎంఈఓపై విచారణ..

# పారదర్శకంగా నిర్వహించాలి

### విచారణను బహిష్కరించిన జిల్లా పీఆర్టీయూ శాఖ



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్, మేజర్ న్యూస్ :** కోడూరు మండల విద్యాశాఖ అధికారి టివిఎం రామదాసుపై వచ్చిన అభియోగాలను, విచారించ డానికి ఉయ్యూరు డివైఈఓ పద్మారాణి కోడూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి 2



# తైక్వాండో బంగారాలు ఎర్రంశెట్టి చిన్నారులు

వివరాలు 8లో

# చెత్త సేకరణకు ఆటోలు, తోపుడు బండ్లను ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామాల్లో చెత్త సేకరణకు వివిధ రంగుల చెత్తబుట్టలతో ఈ ఆటోలు తోపుడుబండ్లను ఏర్పాటు చేశామని, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ ఈ– ఆటోలు, తోపుడుబండ్ల పంపిణీ మిగతా 7లో...



భక్తుల భద్రత విషయంలో..

# రాజీపడే ప్రసక్తే లేదు

- ముక్కోటి ఏకాదశి సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి
- చిన్న అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా చూడాలి
- సంయుక్త బృందాలు తనిఖీలతో పర్యవేక్షణ చేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారి భద్రత విషయంలో ఎలాంటి రాజీ 2లో

### క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం

### అత్యుత్తమ శిక్షణ ప్రభుత్వ లక్ష్యం

క్రీడలలో ఆంధ్రను అగ్రగామిగా నిలిపేందుకు క్రీడాకారులు కృషి చేయాలి...

ఎంపీ కేశినేని శివనాథ్



వివరాలు 2లో



## క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం
## అత్యుత్తమ శిక్షణ ప్రభుత్వ లక్ష్యం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** క్రీడాకారులకు అత్యుత్తమ క్రీడా శిక్షణను అందించడంతో పాటు ప్రతిభకు ప్రోత్సహం అందించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని క్రీడా రంగంలో మరింత రాణించాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. సాంకేతిక విద్యశాఖ అధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న కృష్ణా రీజియన్ చెస్, కబాడి, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాట్మింటన్, రన్నింగ్, కోకో పోటీలను సోమవారం ఎం.పి. కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ రావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.పి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ క్రీడా విధానంలో తీసుకువచ్చిన మార్పుల కారణంగా రాష్ట్రంలోని క్రీడాకారులు మరింత ఉత్సహంగా క్రీడా రంగంవైపు అడుగులు వేస్తున్నారన్నారు. క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సహాన్ని అందించి అత్యుత్తమ క్రీడా శిక్షణను ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించే స్థాయికి క్రీడా ప్రాంగణాలను స్టేడియంలను అభివృద్ధి చేసి క్రీడాకారులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మారుమూల గ్రామాలలో క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించనున్నామన్నారు. క్రీడాకారులతో పాటు కోల్లకు గౌరవం ఇచ్చి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుర్థులలో క్రీడల పట్ల ఆసక్తి పెంపచడంతో పాటు పోటీతత్వం ద్వారా అత్యుత్తమ క్రీడాకారులను గుర్తించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడుతాయని ఎం పి కేశినేని శివనాద్ అన్నారు. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారన్నారు. హైదరాబాద్ నగరంలో ఆసియా క్రీడలతో పాటు అనేక అంతర్జాతీయ క్రీడలను నిర్వహించే స్థాయిలో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో అదే స్థాయిలో క్రీడా ప్రాంగణాలను నిర్మించాలనదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాలలు, కళాశాలలో ఆటల పోటీలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా క్రీడాల అభివృద్ధితో పాటు మానసిక శారీరక వికాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు.. జాతీయ అంతర్జాతీయ క్రీడలలో రాణిస్తూ విజయవాడ నగరానికి గుర్తింపు తెస్తున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో రాణించాలని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు అన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నికల్ రీజనల్ జయింట్ డైరెక్టర్ జి.వి. రామచంద్రరావు, ఎసిటిఇటి సెక్రటరీ జి.వి.వి. ఎస్. ఎన్ మూర్తి, ప్రభుత్వ పాలిటెక్నికల్ పాఠశాల ప్రిన్సిపల్ డా. ఎం విజయసారది, ఉమ్మడ్ కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో నూతనుత్తేజంతో పనిచేద్దాం..



(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరించిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహనతో పాటు స్పష్టమైన దృష్టి ఉందని, దశలవారీగా అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తూనే ఉద్యోగుల హక్కులను కాపాడే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికాయుతమైన కృషికి ఉద్యోగ సంఘాల చొరవను జతచేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. ఏపీ ఎన్జీజీవోస్ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఎన్జీజీవోస్, ఏపీ జేఏసీ కీలకభాగస్వామ్యం అవుతుందని.. ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని, ఉద్యోగుల సమస్యలు, ఆకాంక్షలు కూడా నూతన సంవత్సరంలో నెరవేరుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోగులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను ముఖ్యమంత్రి దగ్గర ఏపీ జెఏసి చైర్మన్ విద్యాసాగర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యాసాగర్ ఆధ్వర్యంలో కలిసిన రాష్ట్రంలోని ప్రముఖ ఉపాధ్యాయ సంఘాలు, ఎ పి ఎస్ ఆర్ టి సి ఎన్ ఎం యు సంఘ, పెన్షనర్స్ సంఘ డైరీలోను క్యాలెండర్ను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎన్జీజీవో జనరల్ సెక్రటరీ డీవీ రమణ, ఏపీ యూటీఎఫ్ ప్రెసిడెంట్ నక్కా వెంకటేశ్వర్లు, ఏపీ ఎస్టీయూ ప్రెసిడెంట్ ఎం.రఘునాథరెడ్డి, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (257) ప్రెసిడెంట్ జి.హృదయ రాజు, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (1938) ప్రెసిడెంట్ సీహెచ్ మంజుల, ఏపీపీటీడీ (ఎన్ఎంయూ అసోసియేషన్) ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్, ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు, ఏపీ సీపీఎస్ ప్రెసిడెంట్ కె.సతీష్, ఏపీ గ్రామ వార్డు సచివాలయం ప్రెసిడెంట్ జానీ పాషా, ఏపీపీఏవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ హరనాథ్, ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ శ్రీనివాసరావు, ఏపీ క్లాస్ 4 అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.చంద్రశేఖర్, ఏపీ వెటర్నరీ ఫెడరేషన్ బి.సేవా నాయక్, ఏపీ ఏఈవోఎస్ ప్రెసిడెంట్ వేణుమాధవ్, ఏపీ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, ఏపీఆర్ఎస్వో ప్రెసిడెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఉండబోదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మానవ సేవయే మాధవ సేవ అనే విషయాన్ని గుర్తెరిగి భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, ప్రసాదాల పంపిణీ, వైద్య సేవలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకు కూడా తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. క్యూలైన్లు, బ్యారికేడింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమన్వయ శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. చిన్నపాటి తప్పిదం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ఎస్వోపీని అనుసరిస్తూ చెక్లిస్ట్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉన్నాయో లేదో చూసుకొని ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. ఆలయ ఈవోలు.. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. భక్తులు కూడా అధికారులకు సహకరించి, క్రమశిక్షణ పాటిస్తూ దర్శనాలు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ఎన్.షణ్ముగం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు, ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.



# కోడూరు ఎంఈఓపై విచారణ.. పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

విచారణ నిమిత్తం సోమవారం విచ్చేయడం జరిగింది. రామదాసు పై వచ్చిన ఆరోపణలపై విచారణను పారదర్శకంగా నిర్వహించాలని, కోడూరు ఎంఈఓని సస్పెండ్ చేశాకే విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, పీఆర్టీయూ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మనోహర రావు, ఉయ్యూరు డివైఇవో పద్మారాణిని కోరారు. కోడూరు ఎంఈఓను సస్పెండ్ చేసిన అనంతరమే విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, ఉపాధ్యాయులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున విచారణ పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అందువల్ల పి ఆర్ టి యు కృష్ణా జిల్లా శాఖ విచారణను బహిష్కరించిందని పీఆర్టీయూ కృష్ణాజిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మనోహర రావు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి రామదాసు పై కృష్ణా జిల్లా పీఆర్టీయూ శాఖ చేసిన అభియోగాలపై విచారణ చేయడానికి ఉయ్యూరు డి వై ఈ ఓ పద్మారాణి సోమవారం కోడూరు మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయానికి రావడం జరిగిందన్నారు. సాధారణంగా విచారణ ఎదుర్కొంటున్న అధికారి అయినా సరే,ఉపాధ్యాయులైనా సరే, ముందు సస్పెండ్ చేసి తర్వాత విచారణ పారదర్శకంగా చేపడతారని, దానికి విరుద్ధంగా కోడూరు ఎంఈఓ పై తూ.తూ. మంత్రపు విచారణ చేపట్టడం సమంజసంగా లేదన్నారు.

### బాలోత్సవమా? బలోత్సవమా?

ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు లేకపోయినా, బాలోత్సవం పేరిట ఉపాధ్యాయుల నుండి నిధులు సేకరించి వాటిని దుర్వినియోగం చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఇది బాలోత్సవమా? ఎంఈఓ బలోత్సవమా? అని ప్రశ్నించారు. బాలోత్సవం పేరిట నిధులు దుర్వినియోగం చేసిన, కోడూరు ఎంఈఓని తక్షణం సస్పెండ్ చేయాలని కోరారు. కాబట్టి ఈ విచారణను తాము బహిష్కరిస్తున్నామని మీడియాకు తెలిపారు. కేవలం ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ప్రశ్నావళి ఇచ్చి, వారితో సమాధానాలు దగ్గరుండి రాయించి విచారణ ముగిసిపోయిందని తెలియజేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాంబూలాలు ఇచ్చేశాం,అన్నట్లుగా తంతు ముగించి “మమా” అనిపించడానికి ఉయ్యూరు డివై ఈవో విచారణకు వచ్చినట్లుగా తెలుస్తోందన్నారు. ఎంఈఓ ఎలాంటి తప్పులు చేయలేదని తమకు అనుకూలంగా ఉన్న ప్రధానోపాధ్యాయులు రాసిస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు. అది విచారణ అవ్వదని, తమ దగ్గర పూర్తి సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ వాటిని పరిగణన లోకి తీసుకోకుండా ఏదో వచ్చాం, వెళ్ళాం, అన్నట్టుగా తూ.తూ. మంత్రపు విచారణను తాము ఏమాత్రం సమర్థించమన్నారు. ఏదో విచారణను మమ అనిపించడానికి ఉయ్యూరు డివైఈఓ, కోడూరు రావడం జరిగిందని, విచారణను పారదర్శకంగా నిర్వహించకపోవడం వల్ల తాము విచారణను బహిష్కరించామని తెలిపారు. రూల్స్ కు విరుద్ధంగా మెర్జి చేయాల్సిన పాఠశాలలను మెర్జి చేయకుండా, అలాగే మెర్జి చేసిన పాఠశాలలను తిరిగి వెనక్కి తీసుకువచ్చిన ఎంఈఓ ను వివరణ కోరకుండా, బాలోత్సవం విషయం పై చర్చించకుండా, నిధుల దుర్వినియోగం పై ప్రశ్నించకుండా, ఆయా



పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని పిలిచి వివరణ కోరడం విచిత్రంగా ఉందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఎస్.ఎం ఎం ఎస్, ల పేరిట, విద్యార్థులను తరలించి, ఉపాధ్యాయులను మండల వనరుల కేంద్రానికి తరలించి రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం? అన్నారు. అలాగే తాము చేసిన అభియోగాలపై తమ వద్ద నుండి ఎలాంటి వివరణ, సాక్ష్యాలు,ఆధారాలు స్వీకరించకపోవడం తమను అవమానించడమేనని పేర్కొన్నారు. దీనిని బట్టి డివైఈఓ ఉయ్యూరు వారు సాక్ష్యాధారాలను తారుమారు చేసి మండల విద్యాశాఖ అధికారికి అనుకూలంగా “గుడ్ రిపోర్ట్” ఇవ్వడానికే,ముందుగా సిద్ధమై వచ్చారనేది స్పష్టమైపోయిందన్నారు. అందువల్ల తాము విచారణను బహిష్కరించామని తెలియజేశారు. ఈ విషయం గూర్చి ఉయ్యూరు డివైఈఓ మీద, కృష్ణాజిల్లా డిఈఓ కి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.

# సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద డేగ కన్ను

**సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా**

**యూరియా పక్కదారి పడితే సస్పెన్షన్ వేటే**

**నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు**

**ఎరువుల నియంత్రణ చట్టం (1985) ప్రకారం కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక**



**ఎన్‌టీఆర్ జిల్లా, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** జిల్లాలో యూరియా అక్రమ రవాణా, నిల్వలు, పక్కదారి మళ్లింపులను అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంటుందని, సమన్వయ శాఖలు క్రియాశీలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లాలో యూరియా పంపిణీ ప్రణాళిక, పక్కదారి పట్టకుండా తీసుకుంటున్న చర్యలు, రైతులకు నాణ్యమైన సేవలు అందించడంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఆర్‌డీవోలు, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గత అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 17,707 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని.. వచ్చే మూడు రోజులకు 339 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా.. ప్రస్తుతం 5,236 మెట్రిక్ టన్నుల యూరియా కోఆపరేటివ్ సొసైటీల్లో, మార్క్‌ఫెడ్ గోదాముల్లో, రిటైల్/హోల్‌సేల్ తదితరాల చోట్ల అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, రైతులు ఎరువులను కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా డీలరు నుంచి రసీదు పొందాలని సూచించారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించినా, కృత్రిమ కొరత సృష్టించినా, పక్కదారి పట్టించినా, ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా వారి లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం (1985) ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. రైతులకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, నిబంధనలు ఉల్లంఘించినా సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల స్థాయిలో పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని, సమన్వయ శాఖల అధికారుల బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఎరువులు, నానో ఎరువుల వినియోగంపైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో 240 కోడి కత్తులతో వ్యక్తి అరెస్టు, కేసు నమోదు



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 29 : కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వుల మేరకు గుడివాడ డిఎస్పీ దీరజ్ వినీల్ ఆదేశాల మేరకు గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరావు ఆధ్వర్యంలో సోమవారం గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ కు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలసి గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ దగ్గర కోడికత్తులు కలిగివున్న కుంభా రామకృష్ణ %ం/శీ% పల్లయ్య (వయస్సు 39 సం.) వద్ద నుండి 240 కోడి కత్తులు స్వాధీనపరుచుకున్నారు. ప్రివెన్షన్ ఆఫ్ యానిమల్ క్రూయాలిటీ యాక్ట్ కింద గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు పరచడం జరిగిందని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన పేకాట జూదం వంటి క్రీడలు ఆడిన వారిపై చట్టరీత్యా వారిపై చర్య తీసుకొనబడునని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు.



## శ్రీకృష్ణాశ్రమంలో సామూహిక ఉపనయనాలు

**మొవ్వ మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన మండల పరిధిలోని పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలో సోమవారం సామూహిక ఉపనయనాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ సీతారామయతేంద్రులకు శ్రీకృష్ణ సాక్షాత్కారం జరిగిన పర్వదినం సందర్భంగా పలువురికి ముముక్షు జన మహా పీఠాధిపతి గౌరకృష్ణ గురుదేవుల సమక్షంలో పలువురికి సామూహిక ఉపనయనాలు వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాల హోరులో జరిగాయి. దీనితో సామూహిక ఉపనయనాలకు తరలివచ్చిన కుటుంబ సభ్యులతో పరిసర గ్రామ ప్రజలతో ఆశ్రమ వాసులతో శ్రీకృష్ణాశ్రమం సందడిగా మారి పండగ వాతావరణ సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తులు యతీంద్రాష్టకం108 సార్లు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలోగురువుగారితో పాటుతుర్లపాటి రాధాకృష్ణ, తుర్లపాటి ఆనంద్, ఆత్మకూరు లక్ష్మణ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## లిపిడోమిక్స్‌పై వినూత్న పరిశోధనలు అంశంపై జాతీయ సదస్సు



**గుడ్లవల్లేరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** వి.వి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, గుడ్లవల్లేరు లోని ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగం ఆధ్వర్యంలో "ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఇన్ లిపిడోమిక్స్: ఫ్యాటీ యాసిడ్ ప్రొఫైలింగ్ యూజింగ్ ఎల్ సి-డిఎమ్ఎస్-ఎమ్ఎస్" అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. పి. గోవిందయ్య,రిసెర్చ్ సైంటిస్ట్, వేన్ స్టేట్ యూనివర్సిటీ, డెట్రాయిట్, మిచిగన్, యుఎస్ఏ హాజరై, ఎల్సి-డిఎమ్ఎస్-ఎమ్ఎస్ సాంకేతికత ద్వారా ఫ్యాటీ యాసిడ్ ప్రొఫైలింగ్‌లో జరుగుతున్న వినూత్న పరిశోధనలు అనే అంశంపై విలువైన ఉపన్యాసం అందించారు. లిపిడోమిక్స్ రంగంలో ఈ ఆధునిక విశ్లేషణ పద్ధతుల ప్రాముఖ్యతను, ఔషధ పరిశోధన, ఆరోగ్య శాస్త్రాల్లో వాటి వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మణరావు అధ్యక్షత వహిస్తూ, ఇటువంటి జాతీయ సదస్సులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి పరిశోధకుల ఉపన్యాసాలు విద్యార్థులకు ఎంతో ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. చివరగా ప్రధాన అతిథిని ఘనంగా సత్కరించి, మెమెంటో అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆయన చేసిన పరిశోధనా సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డి. లావణ్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేర్వేరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో నూతక్కి భాస్కరరావు ఇటీవల మరణించగా సోమవారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారి గృహమునకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భాస్కరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే అదే గ్రామంలో దాసరి గోపాలరావు ఇటీవల మృతి చెందగా సోమవారం జరిగిన పెదకర్మ కార్యక్రమంలో కుమార్ రాజా పాల్గొన్నారు. గోపాలరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ నిర్వహణలో సోమవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసేం దుకు స్వచ్ఛందంగా ముందుకువచ్చిన యువతను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రక్తదాన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనీ, రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ను రెడ్ క్రాస్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. మొత్తం 31మంది విద్యార్థులు రక దానం చేశారు. పట్టాభి రెడ్క్రాస్ బ్లడ్బ్యాంకు వైద్యులు డాక్టర్ హనుమంతయ్య విద్యార్థులను పరీక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఐ ఘంటసాల కృష్ణమోహన్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి.శం కర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు టి.సాంబశివరావు, బళ్లా మదుసూధనరావు, ఆకురాతి హరిప్రసాద్, పెనుమూడి శ్రీనివాసరావు, ఆకుల సుధీర్కుమార్, హెచ్ఎఫ్సీ బ్యాంకు ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

## చైర్పర్సన్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్



**పెదన, మేజర్ న్యూస్:** ఇటీవల పెదన మున్సి పల్ కమిషనర్ బదిలీపై వెళ్లడంతో నూతన కమిషనర్‌గా ప్రొద్దుటూరు నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని కమిషనర్ డి కొండయ్య తెలిపారు. ఈ మేరకు చైర్ పర్సన్ నివాసం వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో చైర్పర్సన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా కృషి చేసి మున్సిపల్ కార్యాలయ, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



## భర్తను కోల్పోయిన ఆదిలక్ష్మికి ఆర్థిక సహాయం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో 44వ డివిజన్ రుస్తుంబాధకు చెందిన,విడి హనుమంతరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అండగా నిలిచారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, హనుమంతరావు హఠాత్ మరణం ఆ కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచిందని, నిరుపేద కుటుంబానికి తమ వంతు సహకారం భార్య ఆదిలక్ష్మి 6000 రూపాయల నగదు నిత్యవసర సరుకులు అందజేశామని రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా పింఛను ఉపాధి అవకాశాలు కల్పిస్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ చలమల శెట్టి రమేష్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో తాగునీటి పైపులైను ఏర్పాటు



**గూడూరు, మేజర్ న్యూస్:** ప్రజల కష్టాలను ప్రభుత్వాలు గుర్తించకపోయినా సహృదయంతో కొంతమంది పదిమందికి ఉపయోగపడే పనులకు సంబంధించి మల్లవోలు గ్రామంలో ఎస్టీ కుటుంబాలకు కుటుంబాలకు తాగునీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని గమనించిన ఉచితంగా పైపులై నిర్మాణం చేశామని మనవోలు పూర్వ విద్యార్థి నల్లగుల్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సుమారు 30 వేల రూపాయల ఆర్థిక సహాయంతో గ్రామంలో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ పైపులైన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి త్రాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఎస్టీ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం శాశ్వత పరిష్కారం కోసం మరింత చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అక్కడి ప్రజలు దుర్గాప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, అంతర్జాతీయ మానవహక్కుల కౌన్సిల్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**మైలవరం, మేజర్ న్యూస్ :** కీర్తిశేషులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి వెంకట కృష్ణ రామారావు జ్ఞాపకార్థం వారి కుమారులు, బండి బాబు ఆర్థిక సౌజన్యంతో చిలుకూరు వారి గూడెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యూటీఎఫ్ ముద్రించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాత బండి బాబు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నే కుసుమ కుమారి, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి కె గంగరాజు, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎం రత్న కమల్,మైలవరం మండల ప్రధాన కార్యదర్శి వాడవల్లి వసంతరావు,, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**విస్సన్నపేట మేజర్ న్యూస్:** విసన్నపేటలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# జిల్లాలో మత్స్య సంపదను పెంపొందించాలి





### కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ వినియోగించుకుని మత్స్య సంపదను పెంపొందించే దిశగా ప్రత్యేక దృష్టి సారించి మత్స్యకారులకు పెద్ద ఎత్తున జీవనోపాదులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో గ్రీన్ క్లైమేట్ ఫండ్ వినియోగంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రీన్ క్లైమేట్ ఫండ్ పేరుతో జిల్లాలో మత్యసంపద పెంపొందించేందుకు నిధులు కేటాయించిందన్నారు. ఈ నిధులతో పీతలు, సముద్ర నాచు, అలంకార చేపలు పెంపకం యూనిట్లను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ ఉందని అదిగా ఆదాయం పొందే జీవనోపాదులు మెండుగా ఉన్నాయన్నారు. జిల్లాలో 27 పీతల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేయవలసి ఉందని, ఒక్కో యూనిట్ విలువ 19,400 రూపాయలని, 64 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. పీతల పిల్లల కోసం ఆర్ జి సి ఐ కి ఇండెంట్ పెట్టాలన్నారు. వచ్చే ఫిబ్రవరి మాసం రెండవ వారంలో యూనిట్లు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేటాయించిన 9 లక్షల రూపాయలకు సంబంధించి వినియోగ ధ్రువీకరణ పత్రం సిద్ధం చేసి పంపాలన్నారు. జిల్లాలో 25 సముద్ర నాచు పెంపకం యూనిట్ల కోసం 80 మంది సిద్ధంగా ఉన్నారని, ఒక్కో యూనిట్ విలువ11,662 రూపాయలని, వెండారుకు జనవరి మొదటి వారంలో చెల్లింపులు చేయాలన్నారు. అలంకార చేపలు యూనిట్ విలువ 45,948 రూపాయలని పదిమంది, కృత్తివెన్ను మండలంలో 10 మంది గుర్తించిన లబ్ధిదారులకు జనవరి మొదటి వారంలో యూనిట్లు మొదలయ్యేలా చొరవ చూపాలన్నారు. వచ్చే సంవత్సరం మరో 500 పీతల పిల్లల పెంపకం యూనిట్లు నెలకొల్పేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే మార్చి మాసంలోగా కేటాయించిన నిధులన్నీ ఖర్చు చేయుటకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. జనవరి 4వ తేదీన మత్స్యకారులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజు, డీఎఫ్ఓ సునీత, గ్రీన్ క్లైమేట్ ఫండ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఉష,జిల్లా సమన్వయకర్త ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ రక్షణ కోసం జిల్లా ముఖ్య కేంద్రంలో హెల్త్ ఆఫీసర్ను నియమించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం కార్పొరేషన్ లో ఎంతోకాలంగా ఖాళీగా ఉన్న హెల్త్ ఆఫీసర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మచిలీపట్నం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. సోమవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ మచిలీపట్నంలో బిర్యాని పాయింట్లు, ఐస్ క్రీమ్ బళ్ళు, బాదంపాలు బళ్ళు విపరీతంగా పెరిగిపోయి నిలవ మాంసంతో కల్తీ పిండి పదార్థాలతో వంటలు చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న హోటల్లో రెస్టారెంట్లపై పర్యవేక్షణ చేయడానికి కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ లేకపోవడం దారుణమని బాలాజీ విమర్శించారు. ఇన్న దురుపేటలోని కబేలాని ఎప్పుడో మూసివేసారని, అనధికారికంగా మేక మాంసాన్ని అమ్ముతూ అధికారులు చూస్తూ ఊరుకోవడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. గతంలో పురపాలక సంఘం స్టాంపింగ్ లేకుండా మాంసం అమ్మకాలు జరిగేవి కావని ప్రస్తుతం ఆ నిబంధన పాటించడం లేదని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో ఐస్ క్రీములు మిఠాయిలు పేర్లతో కల్తీ పదార్థాలు చేర్చి తయారు చేయడం వల్ల కూడా ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపోతున్నారని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో అనేక పాఠశాల వద్ద డూప్లికేట్ పిల్లల స్వీట్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్న పట్టించుకునే అధికారి లేదని బాలాజీ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే హెల్త్ ఆఫీసర్ పదవి గత 24 నెలలు పైగా ఖాళీగా ఉందని బాలాజీ అన్నారు. హెల్త్ ఆఫీసర్ నియామకంపైమేయర్, ఇతర కార్పొరేటర్లు కూడా స్పందించవలసిన అవసరం ఉందని బాలాజీ అన్నారు. తక్షణమే హెల్త్ ఆఫీసర్ ని నియమించి మచిలీపట్నం ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని లేకపోతే రాష్ట్ర హైకోర్టు ద్వారా న్యాయపోరాటం చేయవలసి వస్తుందని బాలాజీ జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి







### ప్రజల సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలి

### పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లాను ముందు వరుసలో నిలబెట్టాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి.. సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సేవలతో పాటు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరాలకు సంబంధించి మొత్తం 202 అర్జీలను స్వీకరించగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 49, పురపాలక పట్టణాభివృద్ధికి సంబంధించి 40, వైద్యఆరోగ్యానికి సంబంధించి 23, డీఆర్‌డీఏకు సంబంధించి 15, పోలీసు శాఖకు సంబంధించి 12, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరిం చి, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైనవిధంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతికత ద్వారా తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పరిష్కారాలు








**నీటి సమస్యలకు వినూత్న పరిష్కారాలే జల శక్తి హాక్ థాన్ లక్ష్యం**

**ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు రూ. 1 లక్ష నుంచి రూ.1 కోటి వరకు ఆర్థిక సాయం**

**ప్రతి నీటి బింధువు ను సంరక్షిద్దాం**

**నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు**

విజయవాడ, మేజర్ న్యూస్ : జల సమస్యలకు పరిష్కారాలు కనుగొని నూతన సాంకేతికతతో నీటి నిర్వహణను మెరుగుపర్చడమే జల శక్తి హాక్ థాన్ - 2025 ముఖ్య ఉద్దేశ్యమని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు తెలిపారు. జలశక్తి మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్మెంట్, రెజువనేషన్ ఆధ్వర్యంలో జల్ శక్తి హ్యాక్ థాన్ %-% 2025 పై ప్రాంతీయ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియం లో నిర్వచించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు హాజరై మాట్లాడుతూ.. మీరు నివసిస్తున్న ప్రాంతం లేదా మీ గ్రామంలో నీటి సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించి సాధ్యమైన పరిష్కారాన్ని 10 లైన్లలో జల శక్తి మంత్రిత్వ శాఖ పోర్టల్ %ఎష్ట్రుతీఫ్ఓఱఅ.ఎశీఓతీ.స్త్రశీఙ.ఱఅ% లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. నీరు అనేది కేవలం శాస్త్రవేత్తలకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, సామాన్య రైతు నుండి మేధావుల వరకు ప్రతి ఒక్కరికీ సంబంధించిన అంశంగా పేర్కొన్నారు. కోవిడ్ అనంతరం నీటి నాణ్యతలో వచ్చిన మార్పులు, మందుల వ్యర్థాలు మైక్రో ప్లాస్టిక్స్ వల్ల కలుగుతున్న కాలుష్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజ అవసరాలతో నేరుగా సంబంధం ఉన్న సివిల్ ఇంజనీర్లు సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడంలో ముందుండాలన్నారు. తప్పు అయినా పర్వాలేదని విద్యార్థులు ఆలోచనలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. సిగ్గు పడటం వల్ల అవకాశాలను కోల్పోతామని ఆయన తన సొంత అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు జల శక్తి మంత్రిత్వ శాఖ రూ. 1 లక్ష నుండి రూ. 1 కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.

వచ్చే ఐదేళ్ల పాటు నిరంతరంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎఎస్ రావు తెలియజేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవో ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో వనరులు, బడ్జెట్ పరిమితంగా ఉన్నప్పటికీ, సాంకేతికతతో ఆ లోటును భర్తీ చేయవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో, పరిమిత మానవ వనరులతో కూడా ఖచ్చితమైన పరిష్కారాలను టెక్నాలజీ ద్వారా సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థి దశలో చేసే ప్రాజెక్టులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, సమాజంలోని వాస్తవ సమస్యలకు పరిష్కారాలుగా మారాలని ఆయన సూచించారు. అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు, వర్షపాతం, రిజర్వాయర్ డేటాను ఉపయోగించి శాస్త్రీయ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

నగరాల్లో సంభవించే వరదలు, అటవీ సంరక్షణ, విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో రద్దీ నిర్వహణ, అలాగే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో మానవ జంతు సంఘర్షణ వంటి సమస్యలకు డ్రోన్లు, కెమె రాల వంటి ఆధునిక సాంకేతికతతో పరిష్కారించుకుని అభివృద్ధితో ముందు కెళ్లవచ్చన్నారు. ఆర్టీజీఎస్ వెబ్‌సైట్ లో ప్రస్తుతం దాదాపు 38 హ్యాక్ థాన్లు అందుబాటులో ఉన్నాయని, వరదలు, అటవీ సంరక్షణ, డేటా ఆధారిత నిర్ణయాల కోసం కొత్త ఆలోచనలు దేశానికి అవసరమన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ నీటి సమస్యలకు యువత వినూత్నమైన పరిష్కారాలు చూపాలని ప్రఖర్ జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ ఎన్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ మన దేశాన్ని ఆకలి నుండి హరిత విప్లవం వైపు తీసుకెళ్లిన సివిల్ ఇంజనీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఒకప్పుడు మనం నీటి వనరులను అభివృద్ధి చేసే పనిలో ఉండేవారమని, కానీ నేడు నీటిని మేనేజ్ చేయడం చాలా ముఖ్యం అన్నారు.

ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. నేషనల్ ఎక్స్ పర్ట్ ఆన్ వాటర్, శానిటేషన్ & హైజీన్ (మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి) ఎ. వరప్రసాద రావు మాట్లాడుతూ జాతి వికాసానికి నీరు ఎంత ముఖ్యమో మనిషి వికాసానికి విజ్ఞానం అంత అవసరమన్నారు. స్థానిక జలవనరులపై అవగాహనతో డేటా ఆధారిత ప్రణాళికలు రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. సైంటిస్ట్ డా. ఎస్వీ విజయ్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ వికసిత్ భారత్-2047 లక్ష్యంగా దేశం ఎదుర్కొంటున్న వరదలు, కరువు, భూగర్భ జలాల తగ్గుదల, నీటి నాణ్యత వంటి సమస్యలకు యువత నుంచి వినూత్న సాంకేతిక పరిష్కారాలను కనుగొనడమే హ్యాక్ థాన్ - 2025 ప్రధాన ఉద్దేశ్యమన్నారు.. వరదల నిర్వహణ, కరువు నివారణ, భూగర్భ జలాల పెంపు, నీటి నాణ్యత మెరుగుదల అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను bharatwin.mowr.gov.in అనే వెబ్ సైట్ ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దార్థ అకడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ పి. వెంకటేశ్వరరావు, భూగర్భవనరుల శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశికి ఘనంగా ఏర్పాట్లు

**తెల్లవారుజాము 1.30 గంటల నుంచి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం**

**టీటీడీ సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చి దిద్దినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా విజయవాడ పున్నమ్మతోటలోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో స్వామివారి ఉత్తరద్వార దర్శనానికి చేస్తున్న ఏర్పాట్లను సోమవారం ఆలయ సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకునేందుకు నగరం నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారన్నారు. భక్తులకు స్వామివారి దర్శనాన్ని త్వరితగతిన కల్పించాలనే ఉద్దేశంతో అవసరమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని.. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మంగళవారం తెల్లవారుజామున 12.05 నిమిషాలకు ఆలయాన్ని తెరిచి తిరుప్పావై, ధనుర్మాస కైంకర్యాలు, అలంకరణ, నిత్యకైంకర్యం, అర్చనాది కార్యక్రమాలను అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తారన్నారు. అనంతరం 1.30 గంటలకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. ఆలయ ఇన్స్పెక్టర్ సీహెచ్ లలితా రమాదేవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏ విధంగా అయితే కార్యక్రమాలు జరుగుతాయో అదేవిధంగా ఇక్కడ కూడా ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది సహకారంతో పాటు పోలీసువారి సూచనలు, సలహాల మేరకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు దాతల సహకారంతో ప్రసాద వితరణ చేయుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వయోవృద్ధులు, చంటిపిల్లలు, ప్రముఖులకు ప్రత్యేక ప్రవేశం ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేశామన్నారు. తెల్లవారుజామున ప్రారంభమైన ఉత్తరద్వార దర్శనం నివేదన సమయం మినహా రోజంతా యథాతథంగా కొనసాగుతుందని.. రాత్రి తొమ్మిది గంటలకు ఏకాంతసేవతో ఆలయ ప్రవేశం నిలిపేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు.. ఆలయ అధికారులు, సిబ్బందికి సహకరించి ప్రశాంత ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారి దర్శించుకొని, స్వామి వారి కృపాకటాక్షాలు పొందగలరని కోరుతున్నట్లు పేర్కొన్నారు.





## రామచంద్రపురం, రామచంద్రపురం తండాను కలిపి ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**విస్సన్నపేట మేజర్ న్యూస్:** విసన్నపేట మండలం కలగర గ్రామ పంచాయతీని పరిపాలనా సౌలభ్యం నిమిత్తం విడగొట్టాలని రామచంద్రపురం, రామచంద్రపురం తండాను కలిపి ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని టిడిపి నియోజకవర్గ నాయకులు ఎన్నారై వల్లభనేని గిరిబాబు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సదరు విషయాన్ని ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గరిమెళ్ళ భాస్కరరావు. లోకేశ్వర రావు, దొడ్డ అన్న బాబు తుమ్మలపల్లి చెన్నారావు ఎంపీడీవోను కలిశారు.

## ఘనంగా అంతర్జాతీయ మాదిగల దినోత్సవం



**మైలవరం, మేజర్ న్యూస్ :** మైలవరం లోని బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఇంకొల్లు జమలయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదిగల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ మాదిగల ఉద్యోగాల సంఘం నాయకులు చాట్ల వీరస్వామి మాట్లాడుతూ పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని గుర్తు చేశారు. మంద కృష్ణ మాదిగ పోరాటాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. ప్రతి దళితవాడల్లో మార్పు రావాలని అందరూ చదువుకోవాలన్నారు. అనంతరం విగ్రహాలకు పూలమాల వేశారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ మండలాధ్యక్షుడు కోట బెనర్జీ, సీనియర్ నాయకులు కే రామారావు, యోహాను, మాదిగ స్టూడెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కే ప్రేమ్ కుమార్, ఓలేటి ఏసు, పి రాంబాబు, యేసు రత్నం, ఎంపీటీసీ టి ఏసు, టి దేవదాసు, టి రాంబాబు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**పామ(రు మేజర్ న్యూస్ :** పామరులోని పి-4 కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోమవారం అందజేశారు. మొవ్వ మండలం చినముత్తేవి గ్రామానికి చెందిన క్రోవి ఉషారాణికి రూ.80వేలు ఆర్థిక సహాయం మంజూరు కాగా ఆ చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, మంతెన రామాంజనేయులు, పానుగంటి సందీప్, కేదరాశిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చైర్మన్‌ని సన్మానించిన రంగా రాధా మిత్రమండలి



**కొండపల్లి మేజర్ న్యూస్ :** మండలం రాధ రంగా మిత్రమండలి సభ్యులు కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కి టీడీపీ యన్ టి ఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి వచ్చిన సందర్భంగా వారి కార్యాలయం లో మర్యపూర్వకంగా కలిసిన రాధ రంగా మిత్రమండలి సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని విజయవాడ కనకదుర్గ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బోగిరెడ్డి రవి, మారాసు కృష్ణమోహన్, మొహమ్మద్ ఇబ్రహీం,బండి రాంబాబు,చిట్టెలు కోటేశ్వరరావు, చిట్టెలు హరీష్,డా. శ్రీనివాస్ చక్రవర్తి, నక్కా రమేష్,రఘు శర్మ,ముద్దనూరు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో 51వ నాట్య పతాకోత్సవం



**మొవ్వ మేజర్ న్యూస్ :** కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నాట్య క్షేత్రమైన కూచిపూడి శ్రీ సిద్ధ యోగి కళావేదికపై 51 వ నాట్య పథాకోత్సవం వేడుకలను మంగళవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ గౌరవాధ్యక్షులు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళా రత్న పసుమర్తి రామలింగ శాస్త్రి, గౌరవ సలహాదారు వేదాంతం వెంకట రామ రాఘవయ్యలు (అమెరికా) తెలిపారు. ప్రముఖ సంగీత విద్వన్ మణి బొక్కా కుమారస్వామి జ్ఞాపకార్థం నిర్వహి స్తున్న ఈ కార్యక్రమంలో 60 మంది కిపైగాకళాకారులు పాల్గొని నాట్య ప్ర దర్శనలు ప్రదర్శించనున్నారని తెలిపారు. దీనికోసం కాలాపీఠం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పతాక స్తూపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

## వడ్డెర సంఘానికి చెందిన బెల్లంకొండ వీరమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న లంక లితీష్.



**మైలవరం మేజర్ న్యూస్ :** మైలవరంలోని వడ్డెర సంఘంలోని అత్యంత పెద్ద వయస్సు కలిగినటువంటి బెల్లంకొండ వీరమ్మ పెద్దకర్మ సందర్భంగా శనివారం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం టౌన్ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ వేములు. అంకరాజు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి డైరెక్టర్ మైక్ బాబురావు, వడ్డెర సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం





### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులు 800మందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చదువులో మర్మం గ్రహించే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులవుతారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతూ త్వరలో పబ్లిక్ పరీక్షలకు హాజరు అయ్యేందుకు సిద్ధం అవుతున్న 800మంది టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్య మాత్రమే సాధనమన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది అత్యధికముగా 92శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారని, ఈ ఏడాది ప్రతి విద్యార్థి పాస్ కావాలన్న ధ్యేయంతో నియోజకవర్గంలోని టెన్త్ విద్యార్థులకు సబ్జెక్ట్ నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తులు గ్రామాల నుంచే వచ్చారని, విద్యార్థులు తమ గ్రామం నుంచి ఎదిగిన గొప్ప వ్యక్తుల గురించి తెలుసుకుని, వారి స్ఫూర్తితో ఎదగాలని సూచించారు. పేదరికాన్ని విద్యతో జయించి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా ఖ్యాతి పొందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చల్లపల్లిలో చదువుకున్న ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు, పెద్దకళ్లేపల్లిలో పుట్టిన యార్లగడ్డ గ్రామ కరణం కుమారుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, మంగళాపురం పుట్టి పెరిగి, అంతర్జాతీయ శాంతి అవార్డులు అందుకున్న చంద్ర రాజేశ్వరరావు లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మన పేరు పాఠ్య పుస్తకాల్లో ఎక్కే స్థాయికి ఎదగాలనే ఆకాంక్షతో చదివితే ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఉత్తమ ఫలితాలు అందుకుంటారని తెలిపారు. సబ్జెక్ట్ నిపుణులతో శిక్షణ ఇచ్చి విద్యార్థులలో ప్రేరణ కలిగించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి యూవీ.సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఏడాది కృష్ణాజిల్లా టెన్త్ ఫలితాల్లో స్టేట్ టాప్-5లో నిలిపే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్జెక్టు నిపుణులు షాజా బేగం, కే.వాహిని, ఝాన్సీ లక్ష్మీభాయ్, టీ.శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, ఆర్.రత్నగిరి, యేసుపాదం, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు విద్యార్థులకు తమ సబ్జెక్ట్ వారీగా శిక్షణ ఇచ్చి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించి సత్కరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యేను ఎంఈఓలు ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), ఎంఈఓలు జీ.ఎన్.బీ.గోపాల్, ఎన్.శివశంకర్, కందుల సుజాత, పీ.వెంకటేశ్వరరావు, మోమిన్, సనకా శ్రీకాంత్, ఆలా వెంకటరమణ, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, విశ్రాంత హెచ్ఎం జీవీ తాతారావు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# దక్షిణ చిరువోలులంకలో ఉచిత పశు వైద్య శిబిరం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంకలో సోమవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్య దూడల ఉత్పత్తి పథకం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ చిన్న నరసింహులు,ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొందు సాంబశివరావు విచ్చేశారు. పశు పోషకులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ప్రయోజనాలు వివరించారు. గర్భకోశ వ్యాధులకు, ఎదకు రాని పశువులకు, లేగదూడల్లో నట్టల నివారణకు మందులను పంపిణీ చేశారు. గర్భకోశ వ్యాధులకు ఉచిత పరీక్ష శిబిరాన్ని వెంకట్రామ్ ప్రారంభించగా వైద్యులు 70గేదెలకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ షఫీ, డాక్టర్ సుధారాణి, డాక్టర్ మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.



# పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు కృష్ణారావు గాంధీ క్షేత్రం స్థాపించారు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దేశంలో దారిద్ర్యం, అజ్ఞానం తొలగించేందుకు గాంధీ మహాత్ముడు చేపట్టిన నిర్మాణ కార్యక్రమం స్ఫూర్తితో సమాజంలో పేదరికం, నిరక్షరాస్యత తొలగించేందుకు మండలి వెంకట కృష్ణారావు అవనిగడ్డలో 1969లో గాంధీ క్షేత్రం స్థాపించారని గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం స్థానిక వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి విజయకృష్ణా గ్యాస్ ఏజెన్సీ, రోటరీ క్లబ్ తరపున మత్తి శ్రీనివాసరావు ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ తో కలిసి భారీ పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సమక్షంలో ఎంపీ కృష్ణారావు విగ్రహానికి పుష్పాభిషేకం చేశారు. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవనిగడ్డ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, ప్రభుత్వ ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి దుప్పట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా కృష్ణారావు నిస్వార్ధవంతమైన సేవలతో



రాష్ట్ర అభివృద్ధికి, అవనిగడ్డ నియోజకవర్గ సమగ్ర ప్రగతికి బాటలు వేశారన్నారు. కృష్ణారావు స్థాపించిన గాంధీ క్షేత్రంలో 1977లో వేలాది మంది దివిసీమ ఉప్పెన బాధితుల ఆకలి తీర్చారన్నారు. గాంధీ క్షేత్రంలో కృష్ణారావు 340 మంది విద్యార్థులతో మత్స్య పారిశ్రామికుల బాలలతో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, 150మంది బాలికలతో అనాథ శరణాలయం, 50మందితో హిందీ ప్రచారక విద్యాలయం, వికలాంగుల సంక్షేమ కేంద్రం నిర్వహించి సేవలు చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ప్రింటింగ్, కంపోజింగ్, బైండింగ్, కార్పెంటరి, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, హ్యాండీక్రాఫ్ట్, షూ మేకింగ్, టైపు విద్యల్లో శిక్షణ ఇచ్చి జీవితానికి భరోసా ఇచ్చారన్నారు. ఉపాధితో పాటు ఈ ప్రాంత యువతకు ఉజ్వల భవిష్యత్ కల్పించాలనే దృఢ సంకల్పంతో అవనిగడ్డలో ఉపాధ్యాయ శిక్షణ ఏర్పాటు చేసి వందలాది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు అయ్యేందుకు కృషి చేశారన్నారు. అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పన, సేవతో మండలి వెంకట కృష్ణారావు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచారన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ అవనిగడ్డ, మోపిదేవి మండలాల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి "రెవిన్యూ క్లినిక్"



**గుడ్లవల్లేరు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సమస్యలు సత్వర పరిష్కారము కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ క్లినిక్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నూతన కార్యక్రమము సోమవారం నిర్వహించారు. సదరు కార్యక్రమంలో రెవిన్యూ, సర్వే, భూ రికార్డుల శాఖకు సంబంధించిన అన్ని రకముల సమస్యలు సత్వర పరిష్కారము కొరకు కార్యాలయములో 5 కౌంటర్ లు ఏర్పాటు చేసారు. రెవిన్యూ క్లినిక్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో మండలము లోని అన్ని గ్రామములకు సంబందించిన గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ లు సదరు గ్రామ రికార్డులతో పాటుగా హాజరై ప్రజల నుండి వచ్చు అర్జీలు పరిష్కార నిమిత్తం కౌంటర్ లలో ఈ క్రింద సేవలు అందుబాటులో వుంచారు. కౌంటర్ 1- దరఖాస్తు పరిశీలన, సలహా, సూచనల విభాగం, కౌంటర్ 2- 22(ఏ) సమస్యలు, భూ సేకరణ సంబంధిత సమస్యలు, కౌంటర్ 3.- ఆర్ఓఆర్ పట్టాదారు పాసు పుస్తకముల సమస్యలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సమస్యలు, కౌంటర్ 4. - 6.సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ఎల్పిఎమ్ సంబంధిత సమస్యలు, కౌంటర్ 5. - ఇతర రెవిన్యూ సమస్యలపై మండలంలోని అన్ని గ్రామముల ప్రజలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ నూతనంగా చేపట్టిన రెవిన్యూ క్లినిక్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అను కార్యక్రమం ద్వారా (ప్రతి సోమవారం) సద్వినియోగము చేసుకొని రెవిన్యూ & సర్వే, భూ రికార్డుల శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారం పొందవచ్చని తహాశీల్దార్ బి.లోకరాజు తెలిపారు. కార్యక్రమంలో డిటి రత్నకుమారి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా ఆర్ఐ హనుమంతరావు, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# నేడు టి కొత్తపాలెంలో స్వర్గీయ మండలి విగ్రహావిష్కరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం టీ.కొత్తపాలెంలో మంగళవారం ఉదయం 9 గంటలకు జరిగే దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విగ్రహా ఆవిష్కరణ కరపత్రాలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. సోమవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రామ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంవీ కృష్ణారావు శత జయంతి నిర్వాహక కమిటీ - టీ.కొత్తపాలెం కన్వీనర్ బండ్రెడ్డి హరి మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు విగ్రహా ఆవిష్కర్తగా ఏపీ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్, అతిధులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, యువ నాయకుడు మండలి వెంకట్రామ్, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బండ్రెడ్డి హరి ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ హాస్పిటల్, రేపల్లె ఫోకస్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీంతోపాటు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ బస్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కూటమి నాయకులు, నియోజకవర్గంలోని ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకల నిర్వాహకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నాగాయలంక మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగాయలంక ఎంవీ కృష్ణారావు శత జయంతి కమిటీ ప్రతినిధులు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), లేబాక కొండలు, భోగాధి అనురాధ, ముమ్మారెడ్డి సురేష్ పాల్గొన్నారు.

## తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం 2026 క్యాలెండర్, డైరీలు అందజేత

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం (1245 ) నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని శనివారం మంత్రి బాలవీరాంజనేయులు ఆవిష్కరించారు. 2026 క్యాలెండర్, డైరీలను మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల



సీతారామయ్యకు వారి గృహాల్లో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీటీపీఎస్ కార్యవర్గ సభ్యులు ఆదివారం అందజేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామ మోహన రావు (గాంధీ)కి కూడా అందజేశారు. కార్యక్రమంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర, ఎన్టీటీపీఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రానికి నడవని ఆర్టీసీ బస్సులు





**మొవ్వ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన మచిలీపట్నం ఆర్టీసీ డిపో కి చెందిన ఆర్టీసీ డ్రైవర్ పై ఇరువురు యువకులు దాడి చేసిన సంఘటనతో మచిలీపట్నం నుంచి కాజ, కోసూరు మీదుగా మొవ్వకు వచ్చే బస్సులు నిలిచిపోవడంతో అటు కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఇటు ప్రయాణికులు ఇబ్బందులుకు గురవుతున్నారు. ఈ సంఘటన జరిగి పది రోజులైనా ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గానీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంతో బస్సులు నడవడానికి బ్రేక్ పడింది. దీంతో మండల కేంద్రమైన మొవ్వ మచిలీపట్నం కు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సంఘటన ఈనెల 20వ తేదిన జరిగింది. మొవ్వ నుంచి మచిలీపట్నం వెళుతున్న బస్సును కోసూరు సెంటర్లో ఆపలేదన్న కారణంగా ఇద్దరు యువకులు కోసూరు గ్రామ శివారు గల పెట్రోల్ బంకు సమీపంలో బస్సును ఆపి డ్రైవర్ పై దాడి చేశారు. దీనిపై డ్రైవర్ ఉప్పాల రాఘవరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూచిపూడి ఎస్.ఐ పి. శిరీష ఇరువురు యువకులపై కేసు నమోదు చేశారు. అయితే డ్రైవర్ దాడిపై నిరసన 21వ తేది నుంచి ఆ రూట్ లో తిరిగే బందరు డిపో ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయడంతో ప్రయాణికులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే మొవ్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు, మచిలీపట్నంలోని విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు పడరాని పాటుపడుతున్నారు. పది రోజులుగామచిలీపట్నం బస్సులు నిరవధికంగా నిలిచిపోవటంతో ఆటోలకు గిరాకీ పెరిగింది. దీంతో ఆటోలు అధిక చార్జీలు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని పలు గ్రామాల ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకొని, జిల్లా కేంద్రామైన మచిలీపట్నానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్దించాలని మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, కోసూరు, కాజా, పెద్దారాయుడుతోట, కోళ్ల పాలెం తదితర గ్రామాల ప్రజలు విద్యార్థిని విద్యార్థులు వ్యాపారస్తులు ప్రయాణికులు కోరుతున్నారు.



## పాలపర్తి నాగేశ్వరరావు కుమార్తె పాలపర్తి నాగ భవాని

### భౌతికకాయానికి నివాళులు అర్పించిన జంపాల సీతారామయ్య

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ ఎస్టీ కాలనీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలపర్తి నాగేశ్వరావు కుమార్తె పాలపర్తి నాగ భవాని మరణం విచారకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య సోమవారం వారి స్వగృహంలో నాగ భవాని భౌతికకాయానికి స్థానిక నేతలతో కలసి పసుపు జెండా కప్పి నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవం తుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ ఎస్టీ సెల్ నాయకులు మేడ శ్రీనివాసరావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్ భయ్యా రామోజీ సురేష్ రాగ జమలయ్య మేడ ప్రభాకర్, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఉద్యోగ, కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తారీకు జరిగే మహాసభలను, నాలుగో తారీఖు జరిగే ర్యాలీను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సోమవారం ఉదయం 8.30 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని సిఐటి ఇబ్రహీం పట్నం మండల కార్యదర్శి మహేష్ జండా ఊపి ప్రారంభించారు. కార్మిక హక్కుల పై ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు కార్పొరేట్ శక్తులు తొత్తులుగా మారిన బిజెపి ప్రభుత్వంపై ఉధృతపోరాటాలు నిర్వహించేందుకు భవిష్యత్ కార్యాచరణను ఈ మహాసభల ద్వారా ప్రకటించనున్నారని కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ పోరాటాలు ఉధృతం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రోడ్ రవాణా రంగ కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు ముఠా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జాతీయ సెలవులు కూడా వర్కింగ్ డే గా పెట్టి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడం తగదన్నారు. మరో పక్క కక్ష సాధింపులతో హెచ్పీసీఎల్ ఆయిల్ లో నలుగురు కార్మికుల్ని తొలగించడం చట్ట విరుద్ధమని కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ఇండస్ట్రియల్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ రాజు రంగబాబు బాల రాంబాబు స్వామి, భాస్కర్, బిపిసి ఆయిల్ యూనియన్ ప్రెసిడెంట్ టి శివకృష్ణ బిపిసి గ్యాస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ఆటోలు, తోపుడు బండ్లను ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ డా. జే అరుణ స్వయంగా ఈ- ఆటోలను నడిపి అందరిని ఆకర్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 10 సూత్రాల అమలు ద్వారా వచ్చే 2047 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్గా తీసిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ఇందులో ఒక కీలకమైన సూత్రం స్వచ్ఛ ఆంధ్ర అని అంటూ ఇందులో భాగంగా ప్రతి పల్లెటూర్లోనూ వ్యర్థాల నిర్వహణ కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నామన్నారు. ఇది చాలా శాస్త్రీయంగా ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం అన్నారు. జిల్లాలో 8 ఈ- ఆటోలు, 171 తోపుడు బండ్లను చెత్త సేకరణ కోసం గ్రామాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కలిగి వాటిని వేరుచేసి చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ఇందుకోసం ప్రతి ఈ- ఆటోలోనూ, తోపుడుబండ్ల లోను వేరు వేరు రంగులతో చెత్తబుట్టలు ఏర్పాటు చేశామన్నారు. అందులో ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలో తడి చెత్త, ఎరుపు రంగు చెత్త బుట్టలో హానికర వస్తువులు, నీలం రంగు చెత్తబుట్టలో పొడి చెత్త వేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ డాక్టర్ జె అరుణ, డి ఎల్ పి ఓ రహంతుల్లా, ఏవో సీతారామయ్య పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తైక్వాండో బంగారాలు ఎర్రంశెట్టి చిన్నారులు







**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడకు చెందిన ఎర్రంశెట్టి చిన్నారులు తమ లక్ష్యసాధన వైపు దూసుకెళుతున్న తీరు అందరిని అబ్బురపరుస్తోంది. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ట్వల్త్ క్యాటగిరీలో ఎర్రంశెట్టి జశ్విత గోల్డ్ మెడల్, 13 అబో క్యాటగిరిలో ఎర్రంశెట్టి శృతి బంగారు పథకాలు సాధించారు. ఇంటర్నేషనల్ తైక్వాండో ఫెడరేషన్ యునియన్ ఆధ్వర్యంలో పటమట ఇండోర్ స్టేడియంలో జరిగిన 40వ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలను నిర్వహించారు. బహుమతుల ప్రదానోత్సవానికి విజయవాడ మెట్రోపాలిటన్ సెసెన్స్ జడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం ఎర్రంశెట్టి జశ్వితను, ఎర్రంశెట్టి శృతిలను అభినందించారు. ఈ సందర్భంగా ఇండియా గ్రాండ్ మాస్టర్ బీవీ రమణయ్య, జనరల్ సెక్రటరీ డివివి ప్రసాద్ మాట్లాడుతూ తైక్వాండో పురుషులకు మాత్రమే పరిమితమైన ఆటగా చాలామంది చూస్తుంటారని, కానీ ఆ ఆలోచనా విధానాన్ని మార్చేశారు కొంతమంది అమ్మాయిలు...అబ్బాయిల కంటే తామేం తక్కువ కాదని నిరూపిస్తున్నారన్నారు. ఎర్రంశెట్టి చిన్నారుల తండ్రి ఎర్రంశెట్టి కుమార్ రాజా న్యాయవాదిగా విజయవాడలో కొనసాగుతున్నారు. పోర్ట్ గాని బ్లాక్ బెల్ట్ సాధించిన కుమార్ రాజా సైతం జాతీయ స్థాయిలో 7 సార్లు బంగారు పతకాలు సాధించడం విశేషమని, ఆయన ప్రోత్సాహంతో జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో వారి చిన్నారులు ఇప్పుడు రాణిస్తున్నారన్నారు. అటు చదువులో ప్రతిభ కనబరుస్తూనే.. ఇటు ఆటలలోనూ పతకాలు సాధించడంతో అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్‌స్ట్రక్టర్ బాలమురళీకృష్ణ, కందుకూరి ఇన్‌స్ట్రక్టర్ ఎండి హాఫీస్, తమిళనాడు ఇన్‌స్ట్రక్టర్ బి.బాలమురళి తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించి, ఇదే తీరులో మరెన్నో పథకాలు సాధించాలని కోరారు.

# బాడీ బిల్డింగ్‌లో బందరు యువకుడికి స్వర్ణం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన బాడీ బిల్డింగ్ పోటీలలో బందరు యువకుడు మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పథకం సాధించాడు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పలాస లో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో ఈ ఘనత సాధించాడు. మచిలీపట్నం మాచవరం కు చెందిన బిరం ప్రశాంత్ బాడీ బిల్డింగ్ పోటీలలో స్వర్ణ పథకం సాధించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతను గతంలో అనేక బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పథకాలను సాధించాడు.న్యూ నవ్యాంధ్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బాడీ బిల్డింగ్ కార్యక్రమంలో బీరం ప్రశాంత్ 65 కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పథకంలో కైవసం చేసుకున్నాడు. న్యూ నవ్యాంధ్ర ఫిట్నెస్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను అందుకున్నారు.

# అర్జీల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత వహించి సకాలంలో పరిష్కరించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు, కేఆర్ ఆర్‌సిఎస్ డిసి శ్రీదేవి, డి.ఎస్.పి శ్రీనివాసరావులతో కలసి మీకోసయి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ ఎంతో ఓపికగా ఆలకించి, సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 152 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో శ్రమకోర్చి జిల్లా కేంద్రానికి వస్తున్నారని, వారి సమస్యలను ఫిర్యాదులను సానుకూలంగా సకాలంలో పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ప్రజల అర్జీలను కూడా ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికైనా పదోన్నతులు కానీ, ఇంక్రిమెంట్లు గానీ ఇవ్వవలసిన ఉంటే వాటికి సంబంధించి ఉత్తర్వులు సిద్ధం చేయాలని, వారికి నూతన సంవత్సర సందర్భంగా జనవరి ఒకటో తేదీన ఆ ఉత్తర్వులు అందజేసే ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా ఏ కార్యాలయంలోనైనా ఏమైనా సమస్యలు ఉంటే ఉద్యోగులను పదేపదే తిప్పుకోకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. వచ్చే 2026 నూతన సంవత్సరం ఎవరు కూడా పూల బొకేలు గానీ మిఠాయిలు గాని తీసుకురావద్దని అవసరమైన వారికి కాస్త సహాయం చేయాలని హితవు పలుకుతూ, ఈసారి వినూత్నంగా "కృష్ణ సంకల్పం " పేరుతో బాలికల కోసం శానిటరీ నాప్కిన్ ఇన్సినిరేటర్లు, క్రింద కూర్చుని చదువుకునే విద్యార్థులకు ఎత్తయిన బల్లలు వంటి సౌకర్యాలను అందించేందుకు ముందుకు రావాలన్నారు. పిఎం ఎఫ్ఎంఈ, పి ఎం ఈజిపి పథకాల కింద ఏమైనా సమస్యలు ఇంకా ఆపరిష్కృతంగా ఉన్నాయా అని విచారిస్తూ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటువంటి అంతరాలు లేకుండా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఇచ్చిన లక్ష్యాలను జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తో సమన్వయం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరంలోని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్లో " అమృత కృష్ణ " పేరుతో సంక్రాంతి లోపే శుద్ధ నీటిజలం కేంద్రాన్ని నెలకొల్పేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కీలక పనితీరు సూచికలు కేపిఐ ఇతర జిల్లాలతో సరిపోల్చుకొని లోతుగా అధ్య యనం చేసి డేటా వివరాలు సరిగా అప్లోడ్ చేశారా లేదా గమనించుకోవాలన్నారు. ఈసారి జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సరం అయినందున ముందుగానే ఈనెల 31వ తేదీన బుధవారం నాడు లబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని, ఇందుకోసం ముందుగానే కావలసిన నిధులను బ్యాంకుల నుండి తెచ్చుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గృహ నిర్మాణ పథకంలో దశలవారి పురోగతి ఎప్పటికప్పుడు సాధించేందుకు పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న యూనిట్ల వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే.జ్యోతి, డిపిఓ డాక్టర్ జై అరుణ, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు సహకరిద్దాం

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాల్యవివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ అబ్దుల్ సలీమున్నీసా పిలుపునిచ్చారు. పమిడిముక్కల మండలంలోని ఐనపూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ వందరోజుల జాతీయ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల వచ్చే అనేక నష్టాల గురించి కిశోర బాలికలకు తెలియజేసి, అవగాహన కల్పించారు. చట్ట ప్రకారం వివాహ వయస్సు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు ఉండాలని, మగ పిల్లలకు 21 సంవత్సరాలు ఉండాలని తెలియజేశారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలు చేయడం గాని, ప్రోత్సహించడం గాని చేసిన వారిని చట్టరీత్యా ప్రభుత్వం శిక్షిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ అబ్దుల్ సలీమున్నీసా మాట్లాడుతూ ఆడపిల్లలకు వివాహ వయస్సు కచ్చితంగా 18 సంవత్సరాలు నిండి ఉండాలని, ఈ వివాహ వయస్సు నిండనిదే బాలికలలో శారీరక, మానసిక ఎదుగుదల సరిగా ఉండదని, తద్వారా తల్లి, బిడ్డలకు అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఎవరైనా సరే బాల్య వివాహాలు చేయాలని చూస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ సందర్భంగా కిశోర బాలికలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు కె.పద్మ, ఆర్.ఉమ, వి.రాజ్యలక్ష్మి, పి.గంగాభవాని, పాఠశాలలోని కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999